ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5 హైదరాబాద్ నగర వార్తలు

గురువారం 30 మే 2024

బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 40.2 కనిష్ఠం 27.3

దశలవారీగా ఎస్టీపీల పూర్తి

వాటర్‌బోర్డు

హైదరాబాద్ సిటీ, మే 29 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్మిస్తున్న సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణం (ఎస్టీపీ) పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని వాటర్‌బోర్డు అధికారులు ప్రకటించారు. ఎస్టీపీల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో 100 శాతం మురుగు శుద్ధి సామర్థ్యంతో ఎస్టీపీలన్నీ అందుబాటులోకి వచ్చేది ఎప్పుడో అనే శీర్షికతో బుధవారం ‘ఆంధ్రజ్యోతి’ కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ కథనంపై వాటర్‌బోర్డు ఎండీ అశోక్‌రెడ్డి స్పందించారు. ఎస్టీపీల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఇప్పటికే 31 ఎస్టీపీలు పూర్తయ్యాయని, మరో 8 ఎస్టీపీలు జూన్ నాటికి పూర్తవుతాయని, మిగతా 8 ఎస్టీపీలు డిసెంబర్ నాటికి పూర్తవుతాయని ఆయన తెలిపారు. ఎస్టీపీల నిర్మాణం పూర్తయితే మురుగు నీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని, మూసీ నదిలోకి మురుగు నీరు చేరకుండా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

మిగతా 8వ పేజీలో..

సైకిల్ ట్రాక్!

సైక్లింగ్ అంటేనే జంకుతున్న సైక్లిస్టులు

- బైటర్ వెంట ట్రాక్‌పైకి దూసుకొస్తున్న వాహనాలు
- ఆరు నెలల్లోనే పలికిపైగా ప్రమాదాలు
- సన్నీస రోడ్లులో కరువైన వేగ నియంత్రణ
- ధ్వంసమవుతున్న సోలార్ రూఫ్‌టాప్
- చర్యలు చేపట్టాలంటున్న సైక్లిస్టులు, స్థానికులు

హైదరాబాద్ సిటీ, మే 29(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యానికి, ఆహ్లాదానికి, ఆనందానికి నెలవుగా బైటర్ రింగ్ రోడ్డు వెంట ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్‌టాప్ సైకిల్ ట్రాక్‌పై సైక్లింగ్ అంటే బెంబేలెత్తుతున్నారు సైక్లిస్టులు. ఈ ట్రాక్ అందుబాటులోకి వచ్చిన ఆరునెలల్లో ఐదుకి పైగా పలికి పైగా ప్రమాదాలు జరగడమే అందుకు కారణం. బైటర్‌పై వేగంగా వస్తున్న కార్లు, బ్రుక్కులు అదుపుతప్పి సైకిల్ ట్రాక్‌లోకి దూసుకొస్తున్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతంలో రూఫ్‌టాప్ కూడా పెద్ద ఎత్తున దెబ్బతింటోంది. దీని నిర్మాణంపై కూడా సెంట్ ఎండీ - సెంట్‌జీఎండీ అధికారులకి తలలు మించిన భారంగా మారింది. ఇలా జరుగుతున్న పరుస ప్రమాదాలతో ఈ ట్రాక్‌పై సైక్లింగ్ చేసే మిగతా 8వ పేజీలో..

ట్రాక్‌పైకి దూసుకొచ్చిన వాహనాలు

వేగ నియంత్రణ కరువు

బైటర్‌పై గరిష్ఠ వేగం 120 కిలోమీటర్లు. ఈ వేగానికి ముందు వాహనాలు ప్రయాణం చేస్తే ఐరోమాన్ ప్రమాదాలు జరగడం కొత్తేమీ కాదు. కానీ బైటర్ సర్కిల్ రోడ్డులో మాత్రం వేగ నియంత్రణ లేదు. దాంతో సర్కిల్ రోడ్డులో వాహనదారులు రెచ్చిపోతూ మితిమీరిన వేగంతో నడుపుతున్నారు. దీంతో వాహనాలు అదుపుతప్పి సైకిల్ ట్రాక్‌లో దూసుకొస్తున్నాయి. సీజీఓల్‌లోనే ఈ ప్రమాదాలు అధికంగా అవుతున్నాయి. బైటర్‌పై ప్రమాదాలు జరగకుండా రోడ్డుకిరువైపులా 1588.మీ మేర బారికేడ్లను ఏర్పాటు చేశారు. అదే తరహాలో సైకిల్ ట్రాక్‌కు ఓ వైపు బారికేడ్లు ఏర్పాటు చేస్తే వాహనాలు ట్రాక్‌పైకి రావడానికి ఆవకాశముండదు. వరుస ప్రమాదాల దృష్ట్యా సైక్లిస్టులు ట్రాక్ వద్దకు రాకుండా తమ కాలి, ఆపాస్‌మెంట్ ఆవరణకే పరిమితమవుతున్నారు. బైటర్ సర్కిల్ రోడ్డులో వాహనాల వేగాన్ని నియంత్రించాలని, ట్రాక్‌పైకి వాహనాలు దూసుకురాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని సైక్లిస్టులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

వేడుకలకు సిద్ధం

పరేడ్‌గ్రౌండ్స్‌లో రిహార్సల్స్ చేస్తున్న మహిళా పోలీసులు

జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. పరేడ్‌గ్రౌండ్స్‌లో రాష్ట్ర పోలీస్ అధికారుల బృందాలు, బ్యాక్ కమాండో, మహిళా పోలీసులు పరేడ్ రిహార్సల్స్ చేస్తున్నారు. సాయంత్రం వేళ బ్యాండ్‌బంద్‌పై జరిగే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు సంబంధించి ఏర్పాట్లు చకచకా సాగుతున్నాయి. ఆయా ఏర్పాట్లను ప్రభుత్వ ముఖ్యసలహాదారు అజయ్ మిశ్రా, అదనపు డీజీపీ (శాంతిభద్రతలు) మహేశ్ భగవత్, అదనపు డీజీపీ (ట్రాఫిక్) అనిల్‌కుమార్, ఇంటెలిజెన్స్ అదనపు డీజీపీ సుమతి, ఫైర్ సర్వీసెస్ డీజీ నాగిరెడ్డి, సీపీ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పరిశీలించారు. పరేడ్‌గ్రౌండ్స్‌లో ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు తగిన సూచనలు చేస్తున్నారు.

ట్యాంక్‌బండ్‌పై ఏర్పాట్లు చేస్తున్న కార్మికులు

సందడే లేదు!

ఖాళీగా దర్శనమిస్తున్న నానక్‌రాం ఆర్టీఏ కార్యాలయం (ఇన్‌సెట్‌లో రద్దీ రోడ్ హైదరాబాద్ ఆర్టీఏ కార్యాలయం)

- బోసిపోయిన ఆర్టీఏ కార్యాలయాలు
- ఏసీజీ తనిఖీల నేపథ్యంలో అప్రమత్తం
- దళారులకు నో ఎంట్రీ
- దరఖాస్తుదారులకు మాత్రమే ప్రవేశం
- తగ్గిన దరఖాస్తులు
- రెండు, మూడు రోజుల్లో సాధారణ స్థితి వస్తోందంటున్న దళారులు

ఎప్పుడూ రద్దీగా.. వాహన యజమానులు, ఏజెంట్లతో కిటకిటలాడే ఆర్టీఏ కార్యాలయాలు బుధవారం బోసిపోయాయి. వందలాది మందితో కిక్కిరిసే బదులు కకతప్పి కనిపించాయి. ఆర్టీఏ సేవల కోసం వచ్చిన వారిని తగిన ఆధారాలు చూపించాకే లోపలికి రానిచ్చిన స్వల్పంగా దళారులను మాత్రం కార్యాలయ ఆవరణలోకి అడుగు పెట్టనివ్వలేదు. కానీ, దళారులు/ ఏజెంట్ల కార్యాలయాలు రద్దీగా కనిపించాయి. అంతా తొందరలోనే సర్దుకుపోతుందని, కొంచెం ఓపిక పట్టాలని వారు తమను సంప్రదించిన వారికి సూచించారు.

హైదరాబాద్ సిటీ, మే 29 (ఆంధ్రజ్యోతి): ఏసీబీ తనిఖీలతో ఆర్టీఏ కార్యాలయాలు బోసిపోయాయి. సాధారణ రోజులతో పోల్చితే వివిధ సేవలకు సంబంధించిన దరఖాస్తులు తగ్గాయి. గ్రేటర్‌లోని మెహర్బ్ ఆర్టీఏ కార్యాలయాలు నిత్యం రద్దీగా ఉంటాయి. అందుకు భిన్నంగా బుధవారం ఖాళీగా దర్శనమయ్యాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మలక్‌పేట, టోలిచౌకి, బండ్లగూడ, మణికొండలోని రంగారెడ్డి ఆర్టీఏ కార్యాలయాల్లో మంగళవారం ఏసీబీ అధికారులు ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన విషయం తెలిసిందే. రూ.130 లక్షలకుపైగా నగదును స్వాధీనం చేసుకోవడంతో పాటు.. ప్రైవేట్ వ్యక్తులు కార్యాలయాల్లో ఉన్నట్లు గుర్తించారు. కొందరు ఉద్యోగులు యూనిఫామ్ ధరించకుండా ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఇదిలావుంటే.. ఏసీబీ దాడులు జరిగిన విషయం తెలుసుకున్న ఏజెంట్లు, దళారులు ఆర్టీఏ కార్యాలయాలకు రావడానికి భయపడుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బుధవారం ఆర్టీఏ కార్యాలయాలు వెలవెలబోయాయి. ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసిన నేపథ్యంలో ఆర్టీఏ కార్యాలయాలకు వచ్చే వాహనదారుల సంఖ్య భారీగా తగ్గింది. ఎప్పుడూ రద్దీగా ఉండే ఆర్టీఏ కార్యాలయాలు బుధవారం బోసిపోయాయి. వందలాది మందితో కిక్కిరిసే బదులు కకతప్పి కనిపించాయి. ఆర్టీఏ సేవల కోసం వచ్చిన వారిని తగిన ఆధారాలు చూపించాకే లోపలికి రానిచ్చిన స్వల్పంగా దళారులను మాత్రం కార్యాలయ ఆవరణలోకి అడుగు పెట్టనివ్వలేదు. కానీ, దళారులు/ ఏజెంట్ల కార్యాలయాలు రద్దీగా కనిపించాయి. అంతా తొందరలోనే సర్దుకుపోతుందని, కొంచెం ఓపిక పట్టాలని వారు తమను సంప్రదించిన వారికి సూచించారు.

సామాన్యులకు చుక్కలు..

ఆర్టీఏ కార్యాలయాల్లో ఆఫ్‌లైన్ విధానం అందుబాటులో ఉన్నా స్లాట్ బుక్ చేసుకొని సేవలు పొందడం అంత సులువు కాదు. సాధారణ పొయిను స్లాట్ బుక్ చేసుకొని నిర్ణీత సమయంలో వెళ్లినా నిరీక్షించాల్సి వస్తుంది. డ్రైవింగ్ లైసెన్స్ పొందడం, నెక్లెస్, భర్ సేల్‌కు సంబంధించిన వాహనాల రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే చుక్కలు చూడాల్సిందే. ఒరిజినల్ రిజిస్ట్రేషన్ కార్డు (ఆర్‌సీ), కొనుగోలు చేసిన, విక్రయించిన వ్యక్తుల ఆధార్ కార్డులు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వంటివి తప్పనిసరిగా ఉండాల్సిందే. అవన్నీ ఆఫ్‌లైన్‌లో చేస్తే కానీ, స్లాట్ బుక్ కాదు అదే దళారుల ద్వారా వెళితే.. ఒరిజినల్ ఆర్సీ, ఆధార్ కార్డులు ఉంటే చాలు. కారు రిజిస్ట్రేషన్ రుసుము రూ.400 కాగా.. దళారులకు రూ.2500 నుంచి రూ.3000 ఇస్తే ఏ పత్రాలు లేకున్నా మన పనులవుతుంది. ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ లేకున్నా అధికారుల అభ్యంతరం తెలుపరు. అదే పొయిను స్లాట్ బుక్ చేసుకొని వెళితే అయా పత్రాలు లేనిదే దరఖాస్తు కూడా స్వీకరించరు బ్రోకర్ క్యాబ్లై కాకున్నా.. డ్రైవింగ్ లైసెన్స్ పొందే మెలుకువలు దళారుల ద్వారా వెళితే దమ్మతుంది. ఐదుపరు రూ.1500 - 2000 వసూలు చేస్తోన్న దళారులు డ్రైవింగ్ పరీక్షగా రాని వారికి లైసెన్స్ ఇప్పిస్తామని కూడా డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు కొందరు ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇక కారు డ్రైవింగ్ నేర్చే కేంద్రాలు. శిక్షణ తీసుకోకుండా లైసెన్స్ కూడా ఇప్పిస్తామంటూ గుంపగుత్తగా వీరు మాట్లాడుకుంటున్నాయి. శిక్షణ రుసుము పోను మరో రూ.2000-2500 అదనంగా వెళ్తే డ్రైవింగ్ పరీక్షలో ఉత్తీర్ణత అనంతరం లైసెన్స్ కూడా ఇస్తారు.

ఇదీ పరిస్థితి...

- జైహరాబాద్ ఆర్టీఏ కార్యాలయానికి వెళితే దళారులే స్వాగతం పలుకుతారు. ఏం కావాలి సార్.. అని ఎదురు వచ్చి పలకరిస్తారు ఉండండి. ఓపిక ఉంటే ఉండండి.
- ఎప్పుడూ రద్దీగా ఉండే నాగోల్ ఆర్టీఏ కార్యాలయం ఖాళీగా కనిపించింది. ఏజెంట్లకు ఎంట్రీ లేకపోవడం. నేరుగా స్లాట్ బుక్ చేసుకొని వచ్చిన దరఖాస్తుదారులు తప్పనిసరి ఉండడం వల్ల ఈ పరిస్థితి అని అక్కడి సిబ్బంది తెలిపారు.
- ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయంలో కొందరు దర ఖాస్తుదారులు కనిపించినా.. అధికారులు మాత్రం ఉండే ఏజెంట్ల కార్యాలయం వద్ద రద్దీ ఉంది. తాజా పరిణామాల నేపథ్యంలో నెలకొన్న పరిస్థితులు లేని వారిని రెండు, మూడు రోజుల తరువాత రావాలని సూచించడం కనిపించింది.
- ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయంలో కొందరు దర ఖాస్తుదారులు కనిపించినా.. అధికారులు మాత్రం ఉండే ఏజెంట్ల కార్యాలయం వద్ద రద్దీ ఉంది. తాజా పరిణామాల నేపథ్యంలో నెలకొన్న పరిస్థితులు లేని వారిని రెండు, మూడు రోజుల తరువాత రావాలని సూచించడం కనిపించింది.
- ఉద్యోగులు ఎవరు.? ఏజెంట్లు ఎవరన్నది తెలియని పరిస్థితి ఉండే మలక్‌పేట కార్యాలయంలో క్రమశిక్షణ కనిపించింది. ఇతరులు ఎవరూ రాకుండా దూడాలని అధికారులు ఆదేశించడంతో సిబ్బంది ఏజెంట్లను లోనికి రానివ్వకుండా నిలువరించారు.

ఫిట్‌నెస్‌లో అంతులేని అవినీతి..

వాహనాల ఫిట్‌నెస్‌లో అంతులేని అవినీతి జరుగుతోంది. నిర్ణీత ప్రమాణాల ప్రకారం వాహనాలు లేకున్నా.. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇస్తున్నారు. కొందరు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక వ్యవహారిస్తున్నారు. ట్రావెల్స్ బస్సులు, లారీలు, టీసీఎంల విషయంలో దూసీచూడ నట్టుగా వ్యవహరిస్తున్నట్లు వీరి తీరుతో రోడ్డుపైకి వస్తోన్న ఆ వాహనాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఓ వైపు తనిఖీలు జరుగుతోన్నా.. దరఖాస్తుదారులు మాత్రం అక్రమ మార్గంలో పనులు చేసేందుకు దళారులను ఆశ్రయిస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో ఎప్పటిలానే పనులు జరుగుతాయని, వేసికర్‌గా ఉండండని దళారులు నూనిస్తుండడం గమనార్హం.

SICOM LIMITED

SICOM లిమిటెడ్

యూరిక్ కార్పొరేట్ పార్కులో, బిల్డింగ్ నం.4, 6వ అంతస్తు (ఇంటర్ - సిగాచి రోడ్), కొత్తగూడ, ఖాజీపల్లి (విలేజ్), మియాపూర్ - 500 049, హైదరాబాద్. www.sicomindia.com

బహిరంగ ఇ-వేలం నోటిఫికేషన్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సర్ఫాయేసి) చట్టంలోని సెక్షన్ 13(2) లోని నిబంధన ప్రకారం స్థిరాస్తి తనఖా కొనుగుబాటుకు SICOM కు తాకట్టు పెట్టబడిన తాకట్టుదారుకు/